
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

గురువారం 16 నవంబర్ 2023

# పద్మను గెలిపించండి...
# రింగ్ రోడ్డు నిర్మిస్తాం..!



## మెదక్ సభలో కేసీఆర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గతంలోని చెప్పాను మెదక్ కు రింగురోడ్డు నిర్మిస్తామని మా అభ్యర్థి పద్మాను గెలిపించండి మి మెదక్‌కు త్వరలోనే రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతాం నూతన ఇంజనీరింగ్ కళాశాల మంజూరు తో పాటు మెదక్ అభివృద్ధికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు

వివరాలు 2లో

## రేపటిలోగా ఓటర్ స్లిప్పుల
# పంపిణీ పూర్తి చేయాలి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి..

: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 16లోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు,బి ఎల్ వో లు, సంబంధిత నోడల్ అధికారుల తో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ, మదర్ రోల్ ప్రింటింగ్, మార్కెడ్ కాపీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ చాలా ముఖ్యమైనదనిప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ముద్రించిన ఓటర్ సిప్పుల పంపిణీ ఈనెల 16 లోగా వంద శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు.

వివరాలు 2లో

# గెలుపే లక్ష్యంగా...

## గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం

### దూసుకుపోతున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు



సదాశివపేట మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమమిడీ రాజు గారి ప్రచారం నేడు సదాశివపేట మండలంలోని మొదటగా బొబ్బిలిగామ, మాలపహాడ్, ఏటిగడ్డాసంగేమ్, పొట్టిపల్లి, కొల్కూర్, నిజాంపూర్ మీదుగా మొదలైంది ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాల మహిళామణులు మంగళహరతులతో విజయతీలకం దిద్ధి భారీ ఎత్తున్న డప్పు వాయిధ్యాల మధ్యన ఘన స్వాగతం పలికారు.

వివరాలు 2లో

# కార్యకర్తలకు అండగా ఉంటాం..!

## -మృతుల కుటుంబాలను పరామర్శించిన త్రిష దామోదర్ దర్

అందోల్ మేజర్ న్యూస్ : కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సీడబ్ల్యూసీ సభ్యుడు
దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ భరోసానిచ్చారు. మంగళవారం రాత్రి అల్లాదుర్గం మండలం చిల్వర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సీతానగర్ గ్రామానికి చెందిన సాయికుమార్, విజయ్ అనే ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఆమె బుధవారం జోగిపేటలోని ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాల వద్ద నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ, దామోదర్ రాజనర్సింహ కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఆధైర్య పడొద్దని, అండగా మేమున్నామని భరోసానిచ్చారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



సూర్య

గురువారం 16 నవంబర్ 2023

# పద్మను గెలిపించండి...

# రింగ్ రోడ్డు నిర్మిస్తాం..!



మొదటిపేజీ తరువాయి...

బుధవారం మెదక్ అసెంబ్లీ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారంలో భాగంగా కెసిఆర్ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు మెదక్ నియోజకవర్గంలో నా బిడ్డ పద్మ ఉన్నందున అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు ఈ ప్రాంతంలో మంజీర నదిలో గతంలో నీళ్లు లేక దుమ్మురేగేదన్నారు మంత్రి హరీష్ రావు మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చొరవతో చెక్ డాంల నిర్మాణం చేపట్టి మంజీరా పరివాహ ప్రాంతం అన్నారు మెదక్ పరిసర ప్రాంతాలకు పుష్కలంగా సాగునీరు అందిస్తున్నామన్నారు మెదక్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అన్నారు పద్మా దేవేందర్ రెడ్డి కి పోటీగా మెదక్లో ప్రతిపక్షం వాళ్లు దిష్టిబొమ్మలాంటి వాడిని పోటీలో ఉంచారన్నారు నిలబడితే పద్మను పోడగొట్టాలని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలను నమ్మకుండా టీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు బి ఆర్ ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి మంత్రి హరీష్ రావు జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత ఎమ్మెల్సీలు సుభాష్ రెడ్డి వెంకట్రాంరెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాసనసభ మాజీ స్పీకర్ స్థానిక నేతలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని ఆదరించి అవకాశం ఇవ్వండి

# నర్సాపూర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తా

## నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఈసారి ఓటు వేసి అసెంబ్లీకి పంపించండి నరసాపూర్ను అన్ని విధాల అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని నాగ్సన్ పల్లి తిమ్మాపూర్, దేవులపల్లి, కౌడిపల్లి , లింగంపల్లి, కంచన్ పల్లి, బూర్గడ్డ, సదాశివ పల్లి, ధర్మసాగర్ ఆయా గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. గ్రామాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చిన దాఖలు లేవన్నారు. ఇచ్చిన హామీలను బి ఆర్ ఎస్ పార్టీ విస్మరించింది అన్నారు అందరూ చేతు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు బురగారి రఘు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ సింగ్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరవింద్, కొట్టాల సర్పంచ్ నరహరి ,నాయకులు , ప్రవీణ్ రెడ్డి ,రాములు, సత్య గౌడ్,పాషా, రమేష్, రాజు మాణిక్య రెడ్డి పరంలాల్ , కిషన్ గౌడ్, పామ్ శేఖర్, పర్వతాలు, కిష్టయ్య మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటిలోగా ఓటర్ స్లిప్పుల

# పంపిణీ పూర్తి చేయాలి

### : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్



మొదటిపేజీ తరువాయి...

ప్రతి ఇంటింటికి, గడప గడపకు వెళ్లి ఇవ్వాలన్నారు. బూత్ లెవెల్ అధికారి, బి ఎల్ వో సూపర్వైజర్, సెక్టోరల్ అధికారి సమన్వయంతో ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని,ఓటర్ స్లిప్పుల ఉద్దేశం చెప్పాలని, పోలింగ్ రోజున ఖచ్చితంగా ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. అప్పుడే వంద శాతం ఓటింగ్ జరుగుతుందన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.అంతకుముందు డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ మదర్ రోల్ ప్రింటింగ్, మార్కు కాపీ,తదితరాలపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో డిఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు, ఏ ఆర్ ఓ లు, సెక్టోరల్ అధికారులు, నోడల్ అధికారులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా...

## గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం

### దూసుకుపోతున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు

మొదటిపేజీ తరువాయి...

తదనంతరం పులిమామిడి రాజుగారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలో గ్రామాలకు వస్తున్న నిధుల గురించి వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడవాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని సంగారెడ్డిలో గతంలో ఉన్న నాయకులకు ఇద్దరికి అవకాశం ఇచ్చారు. కానీ అభివృద్ధి శూన్యం మీ రోడ్ల దుస్థితి చూసారా మొత్తం గుంతలే కాబట్టి ఈసారి నాకు అవకాశం ఇవ్వండి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించండి అని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నర్సారెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట, చంద్ర శేఖర్ , మెదక్ పార్లమెంటు సభ్యులు కోవూరి సంగమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, త్రీమెన్ కమిటీ మెంబర్ యం.విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వేణు మాధవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మంతు రెడ్డి, ఓ బి సి మోర్చ కార్యదర్శి శ్రీశైలం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, హరీష్ నామ, మాలాపాడ్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పిఎమ్ఆర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్, రాగం



అనిల్, రవికుమార్, సురేష్, రవి, శ్రీనివాస్, నందు, పరమదాసు, గుణాకర్, వెంకట్, చిన్న, సాయి, రామన్న, అంజనేలు, సురేష్, భువన్, శ్రీకాంత్, మాణిక్యం, శ్రీనివాస్, వేణు, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం కలలుగన్న రాజ్యాన్ని తీసుకోవద్దు

**– బీఎస్పీ అభ్యర్థి మల్లేష్ యాదవ్**




రాయపోల్, మేజర్ న్యూస్: బహుజనులు అన్ని రంగాల్లో రాణించి రాజకీయాల్లో ఎదగాలంటే బీఎస్పీ పార్టీని గెలిపించాలని దుబ్బాక బిఎస్పి అభ్యర్థి సల్క మల్లేష్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్, బేగంపేట, వడ్డేపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో ఏ గ్రామానికి పోయిన అపురూప స్పందన దక్కిందన్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసుకొని మన దుబ్బాక ను మనమే ఏలుకుందామన్నారు. దశబ్ద కాలంగా పాలకులుగా వారు



పాలేరుగా మనము మిగిలిపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. మన భవిష్యత్ తరాలు బాగుపడాలంటే మనమంతా చైతన్యం కావాలని అన్నారు. బీఎస్పీ ఆదినాయకురాలు మాయావతి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో బీఎస్పీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఉన్నంత స్థానంలో ఉన్న ఉద్యోగాన్ని వదులుకొని పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కాన్సిరాం కలలుగన్న కలలుగన్న రాజ్యాన్ని మనం సాధించుకుందామని అన్నారు. మిాద పార్టీలు వచ్చే ఎన్నికల్లో ఎన్నో హామీలను మేనిఫెస్టో చేర్చారు. కానీ ఏ ఒక పార్టీ కూడా విద్య పై మేనిఫెస్టో లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. మనం విద్యావంతులమైతేనే రాజ్యాన్ని ఏలే స్థాయికి ఎదుగుతామని అన్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్, నియోజకవర్గం ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్, నియోజవర్గం ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజేష్, రాయపోల్ మండల అధ్యక్షులు స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు నల్క నర్సింలు, బి వి ఎఫ్ కన్వీనర్ సుధాకర్ రాజు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**–ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



రేగోడు సూర్య– మేజర్ న్యూస్ :సుస్థిర పాలన ,ప్రజలకు సంక్షేమ పథకాలను దళారులు, మధ్యవర్తులు లేకుండా అందిస్తుంది.సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వమని అభ్యర్థి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు.బుధవారం రేగోడు మండలం గజ్వాడ ,తాటిపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ రౌడీయిజం, దళారీ.వ్యవస్థ,మధ్యవర్తులకు చెక్ పెట్టి సుస్థిర పాలన అందిస్తుంది బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.గ్రామాల్లో అభ్యర్థికి బాజా భజంత్రీలు,టపాసులు కాల్చి మంగళహారతులు ఇచ్చి పార్టీ శ్రేణులు గ్రామస్తులు స్వాగతం పలికారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.సీఎం కేసీఆర్ మేనీఫెస్టు లోని పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు.రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు,మరణించిన రైతుల కోసం భీమా 5లక్షలు ,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్ల కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ ,గర్భిణీలకుపౌష్టికాహారం న్యూట్రిషన్ కిట్ ,కెసిఆర్ కిట్ ఇస్తుంది కేసీఆర్ ప్రభుత్వం అని ,ఇవి అన్ని కాంగ్రెస్ హయాంలో గుర్తుకు రాలేవా అని ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీకి సీఎం ఎవరో ఏ పథకం రాష్ట్రంలో అమలు చేయాలో ఢిల్లీ నుండి ఆదేశం రావాలని, సీఎం కేసీఆర్ సొంతంగా నిర్ణయం తీసుకొని మెనీఫెస్టో లోని పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ల కోసం కొట్లాడే చరిత్ర మిాది అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవీందర్ సర్పంచ్ లు అనిత మానెప్ప,సంగయ్య,తుకారం నాయక్,ఎంపీటీసీ నర్సింలు ,సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాములు,గుర్నాథ్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు ,నర్సింగ్ రావు,రఘునాథ్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27న ఉమా రామ లింగేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం



కొండపాక మేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన ఉదయం ఐదు గంటల 11 నిమిషాలకు అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు మాజీ ఐఏఎస్ కె.వి.రమణాచార్యులు తెలిపారు కొండపాక మండల కేంద్రంలోని ఆనంద నిలయం ఆవరణలో అష్టాదశ శక్తి పీఠం సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురువులు అభినవద్దండ విద్యా శంకర భారతి మహాస్వామి వార గురు మాదానంద సరస్వతి పీఠాధిపరులు మాధవానంద స్వామి వారిచే విగ్రహ ప్రతిష్ట ప్రతిష్ట చేస్తున్నట్లు ఆయన తెలిపారు గట్టు రామ్ రాజేశం సంకల్పంతో మూడు రోజులపాటు నిర్వహించే ఈ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు ఈ నెల 25 శనివారం రోజున వరు నాయనము గోపూజ గురు వందనము శాంతిపాటము గణపతి పూజ అఖండ దీప స్థాపన మూరమంత్ర జపములు జరుపబడును సాయంత్రం కుండ సంస్కారం అగ్ని ప్రతిష్ట తీర్థ ప్రసాద వితరణ జరుగుతుంది 26 ఆదివారం రోజున ఉదయం గురు వందనం మూలమంత్ర జపములు చండీ పారాయణం అష్టాదశ శక్తి పీఠంగా అనుష్టానములు బింబ సంస్కారం మహాసనాపము జరుగుతుందని అన్నారు సాయంత్రం చండీ హోమం రుద్రహోమములు ధాన్య చెయ్య పల పుష్ప మంత్రపుష్పము తీర్థ ప్రసాదములు దొరుకుతాయి అన్నారు 27 సోమవారం ఉదయం ఐదు గంటల 11 నిమిషాలకు తులాలగ్నపుష్కారాంశ సుమూర్తహణ పుష్పగిరి పీఠాధితులు జగద్గురువులు విద్యాశంకర భారతీ స్వామి గురుమాదానంద సరస్వతి పీఠాధిశ్వరు లు మాధవ నందు సరస్వతి స్వామి వారిచే ప్రతిష్ట కార్యక్రమంలో చేపడతామని తెలిపారు 18 శక్తి పీఠాలతో ప్రతిష్టించ పడుతుందని తెలిపారు ఇలాంటి గొప్ప దేవాలయం నిర్మించడం మన అదృష్టంగా భావించుకోవాలన్నారు ఇంత గొప్ప దేవాలయాన్ని ప్రపంచంలో గుర్తింపు తెచ్చే విధంగా తీర్చిదిద్దామని ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఫౌండర్ ట్రస్టులు అధినేతలు అయిత నాగరాజు గట్టు రవీందర్ గట్టు అమర్నాథ్ గట్టు శ్రీనివాస్ మహంకాళి రాజేశ్వరరావు పెద్ది వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు ఎల్ఓసి అందించిన డిసీసీబీ చైర్మన్




కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక గ్రామానికి చెందిన గజ్జి నరసింహులు ఎరుపుల నరసింహులు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఎల్ఓసిలు అందజేశారు వారికి రోడ్డు ప్రమాదంలో గాయపడగా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు వారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు మరియు లక్ష 25 వేల రూపాయల ఎల్ ఓ సి లో అందజేశారు స్థానిక సర్పంచ్ చిట్టి మాధురి తదితరులు ఉన్నారు

# తల్లికి బిడ్డకు ఉచిత వైద్యం

**– సురభి తల్లి బిడ్డ సంరక్షణ పథకం**
**– సురభి కళాశాల చైర్మన్ హరేంద్రరావు**



సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: నవనీబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి మెడికల్ కళాశాల మరియు హాస్పటల్ లో బుధవారం సురభి తల్లి బిడ్డల సంరక్షణ పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ సురభి హరేందర్ రావు మాట్లాడుతూ సురభి హాస్పిటల్ లో సుమారు 300 ఉచిత డెలివరీలు చేయడం జరిగిందని దానికి సంబంధించి తల్లి బిడ్డలకు సమావేశాన్ని ఏర్పాటు చేసి పాపలకు ఉచితంగా డ్రెస్ మరియు ఆడుకోవడానికి బొమ్మలు అందించడంతోపాటు అవసరమైన వారికి పరీక్షలు ఉచితంగా నిర్వహించి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు, ఈ సమావేశం సందర్భంగా ఒక ముఖ్యమైన అంశాన్ని ప్రకటిస్తున్నామని ఇకనుండి సురభి మెడికల్ కళాశాల మరియు హాస్పటల్ లో ప్రసవించిన తల్లి బిడ్డలకు ఉచిత వైద్యం అందించడంతోపాటు బేబీ తండ్రి మరియు అమ్మమ్మ తాతయ్య, నానమ్మ తాతయ్యలకు కూడా సురభి కార్డు ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. ఇంత మంచి పథకాన్ని ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందని ఇట్టి అవకాశాన్ని చుట్టుపక్కల వారు సద్వినియోగపరచుకోవాలని అన్నారు. దానితోపాటు సిద్దిపేటలోని బురుజు వద్ద సురభి అర్బన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నువ్వు కూడా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సహకరించిన వైద్య బృందాన్ని చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాం ప్రసాద్, హాస్పటల్ డిన్స్ రఫీ, ప్రిన్సిపాల్ రామనకుమార్, సూపరిండెంట్ డాక్టర్ శివరామ చారి, అడిషనల్ సూపర్డెంట్ గోపీచంద్, గైనిక్ ఏచ్ఒడి తోగరికర్, డాక్టర్లు శివలత, స్రవంతి, శేషు, వింధ్య, అపూర్వ, సందీప్, సౌజన్య, పి ఆర్ ఓ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ బిజెపి అసమర్థ పాలనకు మన పొరుగు రాష్ట్రాలే నిదర్శనం

**– 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు ఒరిగింది ఏమి లేదు.**
**– మోసపోతే.. గోసపడుతాం – కెసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యం.**



మర్కుక్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ బిజెపి పార్టీల అసమర్థ పాలనకు వారు అధికారంలో ఉన్న కర్ణాటక మహారాష్ట్ర ఇతర రాష్ట్రాలే నిదర్శనమని మర్కుక్ మండల ప్రజా ప్రతినిధులు కరుణాకర్ రెడ్డి, పాండు గౌడ్, మంగమ్మ రామచంద్రం, మంద బాల్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం కేంద్రంతోపాటు 15 గ్రామాలలో బీఆర్ఎస్ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచుల ఆధ్వర్యంలో కెసిఆర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారని. ఆ పార్టీల నేతలు అబద్దపు మాటలు మాట్లాడుతూ ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించేలా సభలు ప్రచారాలు నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఇస్తున్న హామీలు బూటకమని వాటి అమలులో విఫలమవడం ఆపార్టీల కు అలవాటేనన్నారు. అందుకు కర్ణాటకలో ప్రస్తుత పరిస్థితులే నిదర్శనమన్నారు. అక్కడి రైతులు తెలంగాణకు వచ్చి నిరసన తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఇచ్చిన మ్యానిఫెస్టో ను అక్షరం అక్షరం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దే అన్నారు. ఓటు అనేది మన జీవితాలను బాగు చేసే ఆయుధం దానిని సరైన వారికి వేయకపోతే మన జీవితాలను మనమే చేజేతులా నాశనం చేసుకోవడమే అన్నారు. కుటుంబానికి ఏమి అవసరం ఉందో తెలుసుకునే తండ్రి లా ఆలోచించే కేసీఆర్ వల్లే దేశంలో ఎక్కడా లేని పథకాలు మన రాష్ట్రం లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా రైతు బంధు, బీమా, 24 గంటల కరెంట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు లేవన్నారు. వారి పాలన లో ఉన్న రాష్ట్రాల్లో నేటికీ ఇచ్చే పెన్షన్ 400 మాత్రమే అన్నారు. రుణ మాఫీ, 24 గంటల కరెంట్ తో పాటు అనేక రంగాల్లో మన రాష్ట్రమే నంబర్ వన్ అన్నారు.. పేదవారికి ఇళ్లు నిర్మించడం లో కూడా మనమే నంబర్ వన్ ఇళ్లులేని వారు వుండకూడదు అనేదే కేసీఆర్ లక్ష్యం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారికి అందిస్తామని 400 కే సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పేరుతో ఆడవారికి 3000, ఆసరా పెన్షన్ 5000, దివ్యాంగుల పెన్షన్ 6000 ఇస్తామాన్నారు. అన్నపూర్ణ పథకం క్రింద అందరికీ సన్న బియ్యం వంటి పథకాలను తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ పాలన లో తెలంగాణ కు ఒరిగిందేమీ లేదని వారి పాలన లో కుర్చీల కోసం కొట్లాడటమే తప్పా ప్రజలకు చేసేది ఏమి ఉండదు. మన మండలంలో ఇల్లున్న కేసీఆర్ ను గెలిపించుకుంటే ప్రజలకు ఏ కష్టం ఉండదన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖల డైరెక్టర్లు ఉప సర్పంచు గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్‌కే ఓటు వేయండి..

**– సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని మరింత సాధించాలంటే బి ఆర్ ఎస్ పార్టీకే పట్టం కట్టాలని సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం అభ్యర్థి తన్నీరు హరీష్ రావుకు మద్దతుగా బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల, దమ్మన్న గారి గూడెం, పొన్నాల గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలంగాణ ఏ విధంగా ఉండేది స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో ఓటర్లు అవగతం చేసుకొని ముచ్చటకు మూడోసారి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. సిద్దిపేటలో హరీష్ రావుకు మిగతా పార్టీల నుండి పోటీ నామమాత్రంగానే ఉంటుందని వారి ప్రచారాన్ని చూస్తేనే వారు పోటీలో లేరని అర్థమవుతుందని అన్నారు. ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాలకు వెళ్లిన సుడా చైర్మన్ మరియు బీఆర్ఎస్ నాయకులకు గ్రామస్తులు డప్పు చప్పులతో మంగళహారతులతో ఆటపాటలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు శ్యాంసుందర్ రెడ్డి ,తన్నీరు రేణుక శ్రీనివాస్ ఎంపీపీ సబితా ప్రవీణ్ రెడ్డి , ఎంపీటీసీలు బోనాల రంగం, మమత యాదగిరి ,బి ఆర్ ఎస్ అర్బన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కంది చంద్రకళ, బిఆర్ఎస్ అర్బన్ శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, యూత్ విభాగం నాయకులు విజయ్, నరేష్, తిరుపతి, సంపత్ యాదవ్, శ్రీనివాస్ అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందోలు అసెంబ్లీ బరిలో 18 మంది

## నలుగురు నామినేషన్ల ఉప సంహరణ




అందోల్ మేజర్ న్యూస్ : అందోలు నియోజకవర్గ స్థానానికి 18 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. బుధవారం నామినేషన్‌ల ఉప సంహరణ ఉండడంతో జోగిపేటలోని తహశీల్దార్ కార్యాలయంలో అభ్యర్థులు తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. అందోలు అసెంబ్లీ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, చంటి అనిల్‌కుమార్ (అలియన్స్ డెమెక్రటీ రిఫామ్స్ పార్టీ), పడిగే ఈశ్వరయ్య, బక్క మల్లేశం, సిలారపు త్రిష (ఇండిపెండెంట్ అభ్యర్థులు) వారి నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో, పోటీలో 18 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. వీరిలో 8 మంది అభ్యర్థులు చంటి క్రాంతి కిరణ్ (బీఆర్ఎస్), సీలారపు దామోదర్ రాజనర్సింహ (కాంగ్రెస్), పీ.బాబుమోహన్ (బీజేపీ), ముప్పారం ప్రకాశం (బీఎస్పీ), ఎర్రారం దేవదాస్ (భారత చైతన్య యువజన పార్టీ), కాసాల పవన్ (ఇండియా ప్రజాబంధు పారీ)?ట, గుమ్మడి లక్ష్మణ్ (బహుజన్ ముక్తి పార్టీ), బేగరి అశోక్ (యుగతులసీ పార్టీ)లకు చెందినవారు కాగా, మిగతా 10 మంది అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. స్వతంత్రులుగా పోటీ చేస్తున్న వారికి గుర్తులను కూడా కేటాయించినట్లు ఆర్ఓ తెలిపారు.

# కెసిఆర్‌కి మా ఓటు ఆయనే మాకు పెద్ద దిక్కు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని బందారం దర్గా సేలంపు వెలికట్ట జప్తి నాచారం దుద్దెడ కుంకునూరుపల్లి మండల పరిధిలోని మాంగోల్ కుకునూరుపల్లి తదితర గ్రామాలలో బారాస నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రజలు కేసీఆర్కే మా ఓటు అంటూ ఆయన మాకు పెద్ద దిక్కు కారు గుర్తుకు ఓటు వేస్తామని తెలిపారు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల వల్లే మా గ్రామంలో అభివృద్ధి చెందుతూ మేము సంతోషంగా బతుకుతున్నామని తెలిపారు కెసిఆర్ మళ్లీ గెలిపించుకొని ముఖ్యమంత్రి చేయాలని అప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారని డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి ఎంపీపీ సుగుణ దుర్గయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి అనంతపద్మ భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంత ప్రశాంత్ అనంతుల నరేందర్ పి సుక అమర్ దేవి రవీందర్ కోళ్ల సద్గుణ రవీందర్ కిరణ్ కుమార్ ఋషి మైపాల్ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్ పాలనలో ఇంటింటికి సంక్షేమం..!

- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి
- బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



చిన్నకోదూర్,మేజర్ న్యూస్: సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్ రావు గెలుపు కోరుతూ బుధవారం మండలంలోని మైలారం,కమ్మర్లపల్లి గ్రామాల్లో ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాసులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్ల ప్రగతి,మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ..కారు గుర్తుకు ఓటు వేసి హరీష్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి హరీష్ రావు కృషితో చిన్నకోదూర్ మండలం అభివృద్ధిలో ముందు వరసలో ఉందని, గ్రామాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే హరీష్ రావుకు లక్ష యాభై వేల ఓట్ల మెజార్టీ ఇవ్వాలన్నారు.సబ్బండ వర్గాలకు ప్రజలకు హరీష్ రావు తోనే మేలు జరుగుతుందనే భావంతో పలు కుల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మా సంపూర్ణ మద్దతు సారుకు..గంపగుత్తగా మా ఓట్లన్నీ కారుకు వేస్తామంటూ ఏకగ్రీవం తీర్మానం చేస్తున్నారని చెప్పారు. ప్రతి గడపకు బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని,అభివృద్ధిని చూసి ప్రజలు హరీష్ రావును ఆశీర్వదించాలని కోరారు. మైలారం,కమ్మర్లపల్లి గ్రామ యాదవ సంఘం, కురుమ సంఘం, రజక సంఘం, వడ్డెర సంఘం, మున్నూరు కాపు సంఘం తమ మద్దతు అభివృద్ధి ప్రదాత హరీష్ రావుకే నంటూ..నవంబర్ 30న జరగే ఎన్నికల్లో మా ఓట్లన్ని గంపగుత్తగా కారు గుర్తుకు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.తీర్మాన పత్రాన్ని వేలేటి రాధాకృష్ణ శర్మ,ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత,వైస్ చైర్మన్ ములుకల కుంటయ్య, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, డిసిసిబి డైరెక్టర్ రామచంద్రం,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్,నాయకులు జంగిటి శ్రీనివాస్, సామల మధు,కొత్తశంకర్,రాజశ్రీ,శివవ్వ,సరోజన తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం



రాయపోల్ /దౌల్తాబాద్, మేజర్ న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్పూర్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని తెలిపారు వచ్చే ఎన్నికల్లో ఇతర పార్టీల నాయకులు వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి రాజ్యం ఏలడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వారు వారికి ఓటు ద్వారా తగిన శాస్త్ర చెప్పాలని పిలుపునిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు దిగితే దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపినిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర టీ న్యూస్ సీఈవో తల్లిదండ్రులను కలిసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముబారస్పూర్ గ్రామ అధ్యక్షులు సిహెచ్ వైకుంఠం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జక్కుల యాదగిరి,ముబారస్పూర్ గ్రామ సర్పంచ్ యాదగిరి, సీనియర్ నాయకులు గంగాధర్, రవీందర్, స్వామి పరిసరాలలో తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కుటుంబాలు ఛిన్నా భిన్నం

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కుటుంబాలు ఛిన్నా భిన్నం అవుతాయని అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. బుదవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొంత మంది ద్విచక్ర వాహనదారులు వాహనాలను నడిపేటప్పుడు సెల్ ఫోన్ లు, వాడడం, మద్యం సేవించి నడుపుతూ ప్రమాదాల భారిన పడుతున్నరని అన్నారు. ఇష్టానుసారంగా వాహనంతో రోడ్డెక్కితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వాళ్ళు సీటు బెల్ట్ ధరిస్తే ప్రమాదం జరిగినా కొంత వరకు రక్షణ ఉంటుందని అన్నారు. మరి కొంత వాహన దారులుకు ఇన్సూరెన్స్ లు రెన్యువల్ చేయించుకోవడం లేదని, ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ ఉంటే ఆర్థిక భరోసా ఉంటుందని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని అన్నారు.



# గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ప్రచారం జోరు.

మర్కుక్ మేజర్ న్యూస్ : మర్కుక్ మండలంలో బిజెపి పార్టీ ప్రచార జోరు కొనసాగుతుంది. బుధవారం మండల పరిధిలోని చేబర్తి అంగడికిష్టాపూర్ గణేష్ పల్లి గ్రామంలో బిజెపి నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో భాగంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, రాజాసింగ్, శంకర్ రెడ్డి,సత్యం, చంద్రం,శ్రీను,వర్ధ రాజు, బాలకృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ల మృతి దురదృష్టకరం

మంగళవారం రాంపూర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ లు మృతి చెందడం దురదృష్టకరమని ఎస్సై ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. మైనర్ లకు తల్లి దండ్రులు ఎట్టి పిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యల తీసుకుంటామని హెచ్చరించారు.

# మృతి చెందిన కార్మికుని కుటుంబానికి పరిహారం అందాజేత

## పార్లే ఆగ్రో యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ఇతర కారణాలవల్ల మృతి చెందిన పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన కార్మికుడి కుటుంబానికి బుధవారం పరిహారం అందజేశారు. మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడలో గల పార్లే ఆగ్రో పరిశ్రమకు చెందిన కుంచారం సాయికుమార్ 25 గత మూడు నెలల క్రితం ఇతర కారణాల వల్ల మరణించడం జరిగింది, మరణించిన కార్మికుని కుటుంబానికి పరిశ్రమ నుంచి వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ తో పాటు కార్మికుల ఒకరోజు వేతనంతో కలిపి 2.73,472 రూపాయల చెక్కును యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య, హెచ్ఆర్ కరీం, యూనియన్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య మాట్లాడుతూ ఇతర కారణాల వల్ల కార్మికుడు చనిపోయాడని ఆయన అన్నారు, అగ్రిమెంట్ ప్రకారం చనిపోయిన కార్మికునికి యజమాన్యం ఇవ్వాల్సినవి అన్నింటిని, కార్మికుల ఒక రోజు వేతనాన్ని కలిపి కుటుంబ సభ్యులకి అందజేయడం జరిగిందన్నారు. యజమాన్యాలు చనిపోయిన కార్మికుల పట్ల మానవత దృక్పతనీ తో ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్ గౌడ్ ,రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

మర్కుక్ మేజర్ న్యూస్ : మర్కుక్ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో అంగడి కిష్టాపూర్ ఎర్రవల్లి శివార్ వెంకటాపూర్ గ్రామాలలోబుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, ఏపిఎం కిరణ్, వ్యవసాయా ధికారి నరేందర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్,విష్ణు, సీసీలు రమేష్,కవిత,వివో అధ్యక్షులు రైతులు వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్, ఆయా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మీ ఆడబిడ్డను ఆదరించండి

## అసత్య ఆరోపణలు నమ్మకండి.
## : మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మ.



మెదక్ మేజర్ న్యూస్ ; కెసిఆర్ బిడ్డగా మీ ఆడబిడ్డగా మరోసారి మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మకండి అభివృద్ధి సంక్షేమం కోసం నన్ను గెలిపించండి అంటూ మెదక్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు బుధవారం మెదక్ సీఎస్ఐ గ్రౌండ్లో ఎన్నికల బహిరంగ సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండుసార్లు మెదక్ ఎమ్మెల్యేగా తనను మెదక్ ప్రజలు ఎంతగానో ఆదరించారు అన్నారు మరోసారి తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్నారు మెదక్లో రింగ్ రోడ్డు నిర్మాణం కోసం విశేషంగా కృషి చేస్తున్నామన్నారు రింగ్రోడ్డు నిర్మాణ విషయంలో ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయన్నారు వారి ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని సూచించారు మెదక్లో నూతన జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు కలెక్టరేట్ సముదాయ భవనము మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు వీటితోపాటు ఇతర కార్యాలయాలను తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు మెదక్ నియోజకవర్గంలో సాగునీటికి ప్రధాన వనరులైన హల్దీ మంజీరాలపై చెక్ డాంల నిర్మాణం చేపట్టి సాగునీటికి పుష్కలంగా నీటి సరఫరా చేస్తున్నామన్నారు గణాపురం ఆనకట్ట ప్రధాన కాలువైన ఎఫ్ ఎన్ ఎమ్ ఎన్ కాలువల నిర్మాణం కోసం 100 కోట్లు కేటాయించి సిమెంట్ లైనింగ్ లు పూర్తి చేయడం జరిగిందన్నారు మెదక్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 50 కోట్లను కేటాయించినట్లు తెలిపారు మరింత అభివృద్ధి చెందాలంటే తనను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని



# ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన, జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బీపీ, ఐఏఎస్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికల్లో భాగంగా, 034- మెదక్ నియోజవర్గ పరిధిలో బుధవారం, హవేలీ ఘనపూర్ మండలం, సుల్తాన్పూర్ గ్రామంలో జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బి పి, ఐఏఎస్. ఓటర్ సమాచార స్లిప్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటర్ స్లిప్ తోపాటు ,ఓటర్ గైడ్, సి -విజిల్ కరపత్రాలు ప్రతి ఓటర్ కి అందించాలని అధికారులకు జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకుడు పృథ్వీరాజ్ బి పి, ఐఏఎస్ . సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగాగ్రామస్తులతో మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగా ఓటు వేయాలని ప్రజాస్వామ్యం లో ఓటు చాలా విలువైనదని, రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రతి ఒక్కరు తప్పనిసరిగా. వినియోగించుకోవాలని అన్నారు . ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరు సి-విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు తమ ఓటు ను నిర్భయంగా, తప్పనిసరి గావినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మెదక్ ఆర్ ఓ / ఆర్ డి ఓ అంబాదాస్ రాజేశ్వర్ ,ఏఆర్ఓ నారాయణ ,డి టి చరణ్, బి ఎల్ ఓ లు, ఎన్నికల సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థుల సోషల్ మీడియా. ప్రింట్ మీడియా ప్రచారాలపై నిఘా పెట్టాలి.

## : జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టరు రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2023 నియమావళి అమలులో బాగంగా సోషల్ మీడియాలో ప్రచారం పై నిఘా పెట్టాలని ,పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాట్లు పరిశీలించాలని, ఎం సీ ఎం సి మీడియా సెంటర్ లో ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి టీమ్ వాహనాల మానిటరింగ్ చేయాలని తెలిపారు. ఎం సి ఎం సి మీడియా సెంటర్ సిబ్బంది పెయిడ్ న్యూస్, టీవీ న్యూస్,టీవీ కార్యక్రమం రికార్డింగ్ ,ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచారం పై నిఘా పెట్టలని అన్నారు.ఎంసీఎంసీ మీడియా సెంటర్ లో సి -విజిల్, సిబ్బంది, సోషల్ మీడియా సిబ్బంది, ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి టీం ల టీవీ మానిటరింగ్ సిబ్బంది విధులలో అప్రమత్తం చేయాలని నోడల్అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రమేష్ , వేంకటేశ్వర్లు , జడ్పిసిఓ శైలేష్,నోడల్ అధికారులు ,జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కృష్ణయ్య,ఈ డి ఎమ్ సందీప్ ,డి పి ఆర్ ఓ ఏడు కొండలు ఎన్నికల ,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధైర పడొద్దు అండగా ఉంటా : త్రిష దామోదర్.

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: భవిష్యత్తుకు బాటలు వేసుకునే సమయంలో.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరి చిన్నారులు మృతి చెందడం తనను ఎంతో కలచి వేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు త్రిష దామోదర్ అన్నారు. మంగళవారం రాంపూర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆమె స్పందించారు. సీతా నగర్ గ్రామానికి చెందిన శివ సాయి, విజయ్ మృతి చెందిన విషయం తెలియడంతో.. బుధవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మీరు అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆ రెండు కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



## టిఎస్ఎస్ జిల్లా కళాకారులపై
# సస్పెన్షన్ వేటు..!

## : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు (ముగ్గురు)ఎన్. స్వప్న, యు. భవాని, ఎస్. మల్లేష్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి , మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల నాటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఎలాంటి రాజకీయ ప్రచార కార్యక్రమాలలో, ఊరేగింపులు, వేదికలలో పాల్గొనకూడదని, ఏ రాజకీయ పార్టీకి ప్రచారం చేయరాదనితెలంగాణ సాంస్కృతిక సారధి సభ్య కార్యదర్శి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అట్టి ఆదేశాలను, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి సంబందితులురాజకీయ పార్టీల తరఫున ప్రచారం చేస్తు పాటలు పాడుతున్నట్లు రుజువైనందున ఎన్. స్వప్న, యు. భవాని, ఎస్. మల్లేష్ లను తక్షణమే విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శరత్ పేర్కొన్నారు.

# ఎస్టీయూ మండల నూతన కార్యవర్గం

బెజ్జంకి,సూర్యన్యూస్: ఎస్టీయూ మండల నూతన కార్యవర్గ కమిటీ నియామకం చేపట్టినట్టు ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా నారోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శిగా రామంచ రవీందర్,ఆర్థిక కార్యదర్శిగా ఎండీ షాబుద్దీన్, ఉపాధ్యక్షులుగా రాజమల్లు,సతీష్ కుమార్, కార్యదర్శులుగా వనం రవీందర్,రేణుక,సుచరిత ఎన్నికైనట్టు వడ్లకొండ శ్రీనివాస్ తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

-కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



రాయపోల్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్,బీజేపి రెండు పార్టీలను దుబ్బాక గడ్డమీద నుండి తరిమికొడితేనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, గతంలో దివంగత మంత్రి చెరుకు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ప్రభాకర్ రెడ్డి, రఘునందన్ రావు చేసిందేమిలేదన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని అంకిరెడ్డిపల్లి,వీరానగర్, వీరారెడ్డిపల్లి, బేగంపేట్, ఎల్కల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రెండు పర్యాయాలు గెలిచి దుబ్బాక నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. నిరుద్యోగులకు 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఎంతమందికి ఇచ్చాడో చెప్పాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరిగిందని సకల సౌకర్యాలతో ప్రభుత్వమే ఉచితంగా డబుల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తుందని చెప్పారు.ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలన్నారు. ఉదయం చూసిన వాళ్లను రాత్రికి మర్చిపోయే ఎంపీకి దుబ్బాక ప్రజలు సమస్యలు ఎలా గుర్తుంటాయన్నారు. ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఏం చేయలేదని నాకు ఒక అవకాశం ఇవ్వాలని గెలిచిన రఘునందన్ రావు అసత్య ప్రచారాలు తప్ప పని చేయలేదన్నారు.రఘునందనరావు కూడా నిరుద్యోగ భృతి, రైతులకు రెండు ఎడ్లు బండి, దుబ్బాకకు రైలు, నాకు ఇల్లు కట్టించడం చేతకాదని బతుకమ్మ పండగకు చీరలు గొడుగులు పంచి గొడుగుల కిందే నివాసం ఉండాలని చెప్పాడు. ఇలాంటి హామీలతో సొంత మేనిఫెస్టో తయారుచేసి గద్దెనెక్కి తానిచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ఈ రెండు పార్టీ నాయకులను వారు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు గ్రామాలకు రానివద్దన్నారు.గ్రామాలలో అర్ధరాత్రి పాలు దొరుకుతాయో లేదో కానీ మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ అధ్యక్షులు కనకయ్య, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం,అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, ఎన్ఎస్ఈఐ అధ్యక్షులు కరుణాకర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి,నాయకులు దుర్గాప్రసాద్, కృష్ణారెడ్డి, భూపతిరావు, లక్ష్మారెడ్డి, శశికాంత్, గొల్లపల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా లింగాల శ్రీనివాస్



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రానికి చెందిన లింగాల శ్రీనివాస్ రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియామకమైయ్యారు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షుడు మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి కవంపల్లి సత్యనారాయణ హాజరై లింగాల శ్రీనివాస్ కు నియామక పత్రం అందజేశారు.తనపై నమ్మకంతో రెండో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించిన కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపునకు శాయశక్తుల కృషి చేస్తూ..తన నియామకానికి సహకరించిన మండల నాయకులకు లింగాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,మంకాల ప్రవీణ్,శానగొండ శరత్,సోమ రామిరెడ్డి,మెట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్, నీలం మధుకు అందోలులో ఏమి పని..?

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ముదిరాజ్ సమ్మేళనం మీటింగు ఏర్పాటు.

పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్, సారా గోవర్ధన్ ముదిరాజ్.



పుల్కల్ మెజర్ న్యూస్; ముదిరాజ్ జాతి పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తూ ముదిరాజుల మనోభావాలను పార్టీల దగ్గర తాకట్టు పెడుతున్న ముదిరాజ్ నాయకత్వాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం మ ఈటెల రాజేందర్ ను మంత్రివర్గం నుంచి తొలగించి అవమానపరిచినప్పుడు ఈ ముదిరాజ్ జాతి నాయకులు ఎక్కడ ఖండించలేరు మొన్నటి వరకు నీలం మధు కాంగ్రెస్ ను పొగిడి టికెట్ ఇయ్యవ్వ కపోయేసరికి ఐదు పార్టీలు మారారు తాను ముద్రాజ్ మీటింగ్ తాను నిలబడ్డ నియోజకవర్గంలో పెట్టకుండా ఆందోళనలో పెట్టి ఏమి ప్రయోజనం తన సొంత లాభం కోసం కాకపోతే దేనికి ఇక్కడ పెట్టడం అని ప్రశ్నించారు మొత్తం తెలంగాణ ముదిరాజ్ కులస్తులు రాజకీయం లో దిగిన ముదిరాజ్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు అందర్నీ తప్పుదోవ పట్టించి ముదిరాజుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు ముందస్తు ఆలోచన లేకుండా ఒక పార్టీలో రాజకీయం చేయకుండా వాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాలుగు పార్టీలు మారి ముదిరాజులను తాకట్టు పెట్టి పనిచేయడం సరికాదని ఆయన తెలిపారు అందోల్ నియోజకవర్గం లో ముదిరాజ్ కు సంబంధించిన వ్యక్తి లేకున్నా ముదిరాజుల మీటింగ్ పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన అడిగారు . నీలం మధు ముదిరాజ్ పటాన్చెరులో నిలబడ్డప్పుడు అక్కడ మీటింగ్ ఎందుకు పెట్టడం లేదు ఈటెల రాజేందర్ ముదిరాజ్ గజ్వేల్ లో మీటింగ్ ఎందుకు పెట్టడం లేదు అందోలులో ముదిరాజ్ నిలబడని చోట మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమ్ముడు పోయే నాయకత్వం ఉన్నన్ని రోజులు ముదిరాజ్ జాతి పైకి రాదు అని దీన్ని అందరూ ముదిరాజ్ సోదరులు ముదిరాజ్ లోకం ఆలోచించాలని ఆయన కోరారు.

# బీఆర్ ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

## జిల్లా నుండి కార్యాలయాలు తరలిపోలేదు కొత్తగా వచ్చాయి

: బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్:గత పది సంవత్సరాలలో బీఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసి రైతు ప్రభుత్వం గా పేరు తెచ్చికుందాని మెదక్ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వదా సభ ను బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ఏర్పాటు చేశారు.ఈ సభ కు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ2014 నుండి నాకు అవకాశం ఇచ్చిన నన్ను బిడ్డగా భావించి మెదక్ ప్రజల చిరకాల వాంఛ జిల్లా కేంద్రం తో పాటు రైలు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. అంతే కాకుండా మిగిలి పోయిన మెదక్ రింగ్ రోడ్డు, తో పాటు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి పద్మాదేవేందర్ రెడ్డి నా బిడ్డ అని భారీ మెజారిటీతో గెలిపిస్తే రింగ్ రోడ్డు, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యత నాదన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మైనంపల్లి సోషల్ సర్వీస్ నిజాంపేట మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో నిరుపేద కుటుంబాలకు మైనాంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారని గ్రామాలలో మైనంపల్లి రోహిత్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 6 గ్యారంటీలతో అధికారంలోకి రావడం పక్కా అని మెదక్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. మెదక్ కిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌ల పర్యటన

- దోచుకోవడానికి మెదక్ లో ఏం మిగల్చలేదు
- పద్మా రెడ్డి పై ఘాటు వాఖ్యలు చేసిన రోహిత్
- ప్రజాసేవే నా లక్ష్యమన్న రోహిత్ రావు



పాపన్నపేట మేజర్ న్యూస్ : ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని, దోచుకొని దాచుకునే అవసరం నాకు లేదని.. దోచుకుందామన్న మెదక్ లో ఏం మిగల్చలేదని మెదక్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యే పద్మా రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొంపల్లి, చీకోడ్, పాతలింగాయిపల్లి, మొదలుకుంట తండా, రామతీర్థం, ముద్దాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ... ప్రజలను మోసం చేయడం, మభ్యపెట్టే ఆలోచన మా పార్టీకి కానీ.. మాకు కానీ లేదని పేర్కొన్నారు. మీరు దేవునికి మొక్కేటప్పుడు.. రోహిత్ సల్లగుండని దేవుడా.. అని మొక్కుతే చాలని ప్రజలను కోరాడు. నేను వైద్యుడినని.. రాష్ట్ర గవర్నర్ నాకు రెండు మెడల్స్ అందించాడన్నాడు. ఇందిరమ్మ గృహాలు ఉన్న ఊర్లలో నేను ఓట్లు అడుగుతా.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉన్న ఊర్లలో పద్మా రెడ్డి ఓట్లు అడగాలన్నారు. కేవలం 4 ఊర్లకు మాత్రమే అరకొరగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించారని విమర్శించారు. నూతన రేషన్ కార్డులు సైతం ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం రాజ్యమేలుతుందని, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గతంలో 5 ఎకరాలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ఇప్పుడు వేల ఎకరాలు ఎక్కడివని ప్రశ్నించారు. మెదక్ నియోజకవర్గాన్ని 10 సంవత్సరాల్లో ఎం అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే మెదక్ నుంచి తరలిపోతున్న ఆఫీసులు, డిగ్రీ కళాశాల గురించి మాట్లాడాలని సవాలు విసిరారు. ఎంఎస్ఎస్ఓ తరపున ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిలా ముందు ఉంటానని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో బిఆర్ఎస్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. తెలంగాణ కోసం అమరులు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారు. కెసిఆర్ గద్దెనెక్కిన తర్వాత అభివృద్ధి అంశాలు మర్చిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు, నియామకాలు, నిధులు అంటూ కోట్లు దండుకొని 10 సంవత్సరాల పాటు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల నాయకులు ప్రశాంత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, పాపన్నపేట ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు నరేందర్ గౌడ్, సంగమేశ్వర్,, తదితరులతో పాటు యువకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో 16 మంది

పటాన్ చెరు మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో పటాన్ చెరు నియోజవర్గంలో 16 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు నవంబర్ మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు నామినేషన్లు నిర్వహించగా మొత్తం నామినేషన్లు 32 వచ్చాయి 13వ తేదీ నామినేషన్ల పరిశీలనలో ఏడు మంది అభ్యర్థులను తొలగించబడిందని 15వ తేదీ నాడు 9 మంది స్వచ్ఛందంగా తొలగిపోయారు. బరిలో 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు బిజెపి. కాంగ్రెస్. బిఆర్ఎస్. బీఎస్పీ. సిపిఎం పార్టీలో నుండి అభ్యర్థులు బరిలో ఉండగా స్వతంత్రులుగ 11 పోటీలో ఉన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేవజ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..!



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన చిన్నకోడూర్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లీపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, బిజెపి పార్టీ పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీసం నాగరాజు యాదవ్ వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న 6గ్యారంటీ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తామన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మీసం మహేందర్,సందబోయిన పర్శరాం, ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనువాస్, మంకాళి మల్లేష్, జెల్ల అజయ్, బాపురెడ్డి,విజయకుమార్ రెడ్డి, మంకాళి యాదగిరి,కామ మహేష్ బాబు,లింగంపల్లి మహేందర్ పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పులిమామిడి మమత



సదాశివపేట మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభర్థి పులిమామిడి రాజు గారి సతీమణి పులిమామిడి మమత తనయుడు మనోజ్ ప్రతిరోజూ ఉదయాన్నే లేచి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నరు. తన భర్త గెలుపు కొరకు నిరంతరం ప్రజలలో ఉంటూ ఈ సారి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, నాయకులు ప్రజలు సమావేశాన్ని నిర్వహించి, మీకు సమస్యలున్న మేము పరిష్కరిస్తామని వాళ్ళను కోరడం జరిగింది. బీజేపీకి ఓటు వేసి భారీ మెజరిటీతో గెలిపించాలని ఆమె కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎమ్ఆర్ యువసేన నాయకులు అఖిల్ , నాగరాజు, లోకి, సాయి, రాము, లక్ష్మణ్, గునాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు వారంటీలను వెంటనే అమలు చేస్తాం

: టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆరు వారంటీలను వెంటనే అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్ బఙ్భిబిజుజీబట అన్నారు.. బుధవారం రాత్రి పెద్ద శంకరంపేట లోని గాంధీ చౌక్ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు.. స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే.. పేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన వివరించారు.. నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని అన్నారు.. ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుద్యోగులను ఎంతగానో మోసం చేశారని విమర్శించారు.. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మోసపూరిత హామీలతో ప్రజలందరిని మోసం చేస్తున్నారన్నారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని వారు పేర్కొన్నారు.. పెద్ద శంకరంపేట పట్టణ పురవీధుల గుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా గజమాలతో సంజీవరెడ్డి సురేష్ షట్కార్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్ రాజేందర్ గౌడ్ జనార్ధన్ దాచా సంగమేశ్వర్ దానం పల్లి నారా గౌడ్ గంగారెడ్డి.. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

: ఎంపీపీ జంగం శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి కృషి చేయాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులు గుర్తించి వాటిని వెంట వెంటనే పరిష్కరించాలన్నారు... ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఎంపీటీసీలు దత్తు వీణ సుభాష్ గౌడ్.. దామోదర్.. కళాలి మానస. స్వప్న రాజేశ్వర్.. కో ఆప్షన్ సభ్యులు యడుల్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. సూపరిండెంట్ షాకీర్.. ఆయా గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...